క్లుప్తంగా

అమ్మవారికి పూజలు



పూజలందుకున్న గంగాభవాని

సిద్దవటం : మండలంలోని బంగారుపేట గ్రామ సమీపంలో వెలసిన గంగాభవాని అమ్మవారికి సోమవారం పూజలు నిర్వహించామని ఆలయ ఫ్యామిలీ ట్రస్టు అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు, రామక్రిష్ణయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి గణపతి పూజ, స్వస్తిహవాచనం, మాతృకపూజ, కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. కొందరు మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు.

నీలకంఠుడిగా అగస్త్యేశ్వరుడు



నీలకంఠుడి అలంకరణలో అగస్త్యేశ్వరుడు

రాయచోటి టౌన్ : పట్టణంలోని అగస్త్యేశ్వర ఆలయంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. సోమవారం పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు జరిపారు. స్వామివారిని రంగురంగుల పూలు, పట్టువస్త్రాలతో విశేషాలంకరణ చేశారు. అనంతరం భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

'క్షయ' రహిత మండలంగా తీర్చిదిద్దుదాం



ర్యాలీ చేపట్టిన ఆరోగ్య సిబ్బంది

రామాపురం : క్షయ వ్యాధి రహిత మండలంగా తీర్చిదిద్దుదామని వైద్యులు దివ్య శ్రీ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. మన మండలాన్ని క్షయ వ్యాధి రహిత మండలంగా చేసుకుందామని పిలుపునిచ్చారు. వ్యాధి రాకుండా ఉండడానికి ప్రజల్లో అవగాహన అవసరమని, ప్రజలకు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు.

నివాళి



గంగయ్యరాజుకు నివాళులర్పిస్తున్న సాయికిషోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె : సున్నపురాళ్లపల్లె వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గంగయ్యరాజు (70) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వి.సాయికిశోర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుమారుడు వెంకటరమణరాజును పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, మండల కో–ఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా, మండల యువ నాయకులు గద్దం వెంకటేష్, దేశయ్య, మారే సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏవీ సుబ్రమణ్యం



నందలూరు(రాజంపేట) : నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏవీ సుబ్రమణ్యంను న్యాయవాదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక కోర్టులో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ మహమ్మద్ అలీ, సెక్రటరీగా జి.సుబ్బరామయ్య, జాయింట్ సెక్రటరీగా నాయనపల్లి అనుదీప్ జయహింస, ట్రెజరర్‌గా సయ్యద్ మహమ్మద్ అలీ, కల్చరల్, స్పోర్ట్స్ సెక్రటరీగా వినయ్ కుమార్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్‌గా జీవీ కృష్ణారెడ్డి, మల్లికార్జున, ఆనంద్ కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దాసరి నరసింహులు, ఏజీపీ షమీవుల్లా ఖాన్, న్యాయవాది నూర్ మహమ్మద్, మోహన్‌లు పాల్గొన్నారు.

మద్యం ప్యాకెట్ల పట్టివేత

పెద్దతిప్పసముద్రం: కమ్మచెరువు పంచాయతీ మారుగానిపల్లి చెక్‌పోస్టు వద్ద ఎస్‌ఐ రవీంద్రబాబు సిబ్బందితో కలసి ఆదివారం నాకాబందీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సత్యసాయి జిల్లా తనకల్లు మండలం గంజివారిపల్లికి చెందిన కే.ఆనంద్ అక్రమంగా 45 మద్యం ప్యాకెట్లతో పట్టుబడినట్లు ఎస్‌ఐ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామన్నారు.

ప్రజా బలం వైఎస్ జగన్ సొంతం

- అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పాటునిచ్చాం
- సిఫార్సు లేకుండా పథకాలు ప్రతి అర్హుడికి అందాయి
- దుద్యాల పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె : ప్రజా బలం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సొంతమని, ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించి తీరుతుందిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్ రెడ్డి, రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనంద్ రెడ్డి, బసిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబర్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకటరమణ, మాజీ జెడ్పీటీసీ ఉపేంద్రనాథ్ రెడ్డి తదితర నాయకులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. దుద్యాల పంచాయతీలోని గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును ఇంటింటా వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. దళిత పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎదుట పల్లంవాండ్లపల్లె, బండి వాండ్లపల్లె, బైనేనివాండ్లపల్లె వాసులు పేర్కొన్నారు. జగనన్న పాలనలో తమకు నేరుగా ఎవరి సిఫార్సు లేకుండా సంక్షేమం పథకాలు అందుతున్నాయన్నారు. దళితుల సంక్షేమం, అభివృద్ధికి జగనన్న చిత్తశుద్ధితో కృషి చేస్తూ దళితుల పక్షపాతిగా పేరొందారని హరిజనవాడ వాసులు శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. తామెల్లప్పుడూ జగన్ వెంటే నడుస్తామని ఈ సందర్భంగా హరిజనవాడల వాసులు శ్రీకాంత్ రెడ్డికి చెప్పుకొచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జగనన్నకే చెల్లు అంటూ దుద్యాల గ్రామ అక్కా చెల్లెమ్మలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలోనూ ప్రభుత్వ పథకాలను అందించి కొండంత అండగా నిలబడ్డారన్నారు. చెప్పిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను మాఫీ చేశారన్నారు. చేయూత పథకం ద్వారా తమ ఆర్థికాభివృద్ధికి చేయూతనందించారని, తమ ఓట్లు జగనన్నకే అంటూ మహిళలు స్పష్టం చేశారు.

వైఎస్సార్ వాహన మిత్ర ఆదుకుంది..

కోటకాడపల్లెకు చెందిన దుద్యాల నాగేంద్ర తాను దివ్యాంగుడినని, ఆటో నడుపుకుంటూ జీవనం సాగించుకుంటున్నానన్నారు. వైఎస్సార్ వాహన మిత్ర ద్వారా తనకు ఆర్థిక సహాయం అందిందని, జగనన్న మేలు మరువలేమంటూ.. ఎప్పటికీ జగన్ వెంటే ఉంటామంటూ శ్రీకాంత్ రెడ్డికి తెలియజేశారు. మహమ్మద్ నగర్‌లో ముస్లిం మైనార్టీలు మాట్లాడుతూ మైనార్టీల బాగోగులు కోరుకునే కుటుంబం ఒక్క వైఎస్సార్‌సీపీ మాత్రమేనని చెప్పారు. మేమంతా వైఎస్ జగన్‌కు అండగా నిలుస్తామని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, వి.వెంకటసుబ్బారెడ్డి, నాగిరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, అనిరుథ్ రెడ్డి, బాబు రెడ్డి, వివి ప్రతాప్ రెడ్డి, పిచ్చిరెడ్డి, రమణారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట పూజల్లో ఎమ్మెల్యే

సంబేపల్లె మండలం దుద్యాల గ్రామం వడ్డెపల్లెలో సోమవారం నిర్వహించిన వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట పూజలలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయనకు వేదపండితులు తీర్థప్రసాదాలు అందించి ఆలయ మర్యాదలతో, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి



నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ వాసుబాబు

రాయచోటి అర్బన్ : వేసవిని దృష్టిలో ఉంచుకుని రాయచోటి పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని సారించాలని మున్సిపల్ కమిషనర్ వాసుబాబు అన్నారు. రాయచోటి పట్టణానికి మంచినీటిని సరఫరా చేసే వెలిగల్లు వాటర్ స్కీం ఇంటెక్ వెల్, ఎగువ గొట్టివీడు మంచినీటి శుద్ధి కేంద్రాన్ని సోమవారం ఆయన మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించారు. ఇంటెక్‌వెల్ వద్ద మోటార్ల పనితీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. అనంతరం గొట్టివీడు నీటిశుద్ధి కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో నీటిశుద్ధిపై ఆరా తీశారు. క్లోరిన్, ఆలం వంటి నీటిశుద్ధి పదార్థాలను సరైన మోతాదులో వినియోగించాలంటూ సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పక్కా ప్రణాళిక ప్రకారం చేయాలంటూ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే మంచినీటి శుద్ధి ప్రక్రియలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయన ఈ సందర్భంగా సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ ఏఈ క్రిష్ణారెడ్డి, ఆర్ఐ మల్లికార్జునతో పాటు వెలిగల్లు వాటర్ స్కీం సిబ్బంది పాల్గొన్నారు.

27న వేలంపాట

గాలివీడు : ఈనెల 27న అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోరాన్‌చెరువు పరిధిలోని పేరాల గుట్టరాయి వేలంపాటను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సెక్రటరీ సరోజమ్మ, సర్పంచ్ దీప్తి వెంకటాద్రిలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు గోరాన్‌చెరువు గ్రామ సచివాలయంలో వేలంపాటను నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంపాటదారుడు పంచాయతీ నిబంధనల ప్రకారం డిపాజిట్లను చెల్లించి వేలంలో పాల్గొనవచ్చునని తెలియజేశారు. మరిన్ని వివరాలకు పంచాయతీ సెక్రటరీని సంప్రదించాలని సూచించారు.

మద్యం ప్యాకెట్ల పట్టివేత

పెద్దతిప్పసముద్రం: మండలంలోని కమ్మచెరువు పంచాయతీ మారుగానిపల్లి చెక్‌పోస్టు వద్ద ఎస్‌ఐ రవీంద్రబాబు సిబ్బందితో కలసి ఆదివారం నాకాబందీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సత్యసాయి జిల్లా తనకల్లు మండలం గంజివారిపల్లికి చెందిన కే.ఆనంద్ (25 అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి 45 మద్యం ప్యాకెట్లతో బస్సులో ప్రయాణిస్తూ తనిఖీలో పట్టుబడినట్లు ఎస్‌ఐ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

వలంటీర్లు ప్రజాసేవకులు

మదనపల్లె : ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న నిజమైన ప్రజాసేవకులు వలంటీర్లని, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వలంటీర్లను స్లీపర్‌సెల్స్, జిహాదీ, టెర్రరిస్టులుగా పోల్చుతూ.. శ్రీ కాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. సేవకులను విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనమని, ఇలాంటి చవకబారు ఆరోపణలను ప్రజలు హర్షించరన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వలంటీర్లు అందించిన సేవల గురించి, ప్రజలకు బాగా తెలుసన్నారు. టీడీపీ నాయకులు స్వార్థ రాజకీయాలకు, స్వప్రయోజనాల కోసం వలంటీర్లను విమర్శించడం తగదన్నారు.

ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలి



అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఓబులవారిపల్లె : గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలని డాక్టర్ కె.స్వరాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం చెన్నరాజుపోడు గ్రామంలో అనంతరాజుపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు సేవా పథకం ద్వారా గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యులై ఉండాలని, కనీసం సంతకం చేయడం నేర్చుకోవాలన్నారు. జాతీయ సేవా పథకం ఇన్‌చార్జ్ డాక్టర్ దీప్తి కిరణ్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో భాగంగా రైతులకు మామిడిలో అంటు కట్టు విధానం, సస్యరక్షణ, యోగా, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యం, మొక్కలు నాటడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ రూత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ ఎ.నిశ్చల, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి'



ఎన్నికల ప్రచారంలో మేడా మధుసూదన్‌రెడ్డి

సిద్దవటం : రాజంపేట నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని, ఎం.పి. అభ్యర్థి మిథున్‌రెడ్డిలను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ సిద్దవటం మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండలంలోని శాఖరాజుపల్లి గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, శివయ్య, పార్టీ నాయకులు కె.వి.సుబ్బయ్య, మాదు ఎరుకల్‌రెడ్డి, కనపర్తి సుబ్బారెడ్డి, మ్యుడిగుంటపల్లి సుబ్బారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగ మహోత్సవం



పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

గుర్రంకొండ: మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పుష్పయాగం వైభవంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన సోమవారం ఉదయాన్నే స్వామివార్లకు తోమాల సేవ నిర్వహించారు. పవిత్ర జలాలతో స్నపన తిరుమంజనం కనులపండుగగా నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు వాహన మండపంలో తిరుచ్చి అలంకరించారు. సుదూర ప్రాంతాల నుంచి రంగురంగుల పుష్పాలను పెద్ద ఎత్తున తెప్పించి గ్రామోత్సవం నిర్వహించారు. వాటితో స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పుష్పయాగం రంగరంగ వైభవంగా నిర్వహించారు. పుష్పయాగం సందర్భంగా స్వామివారికి అలంకరించిన పుష్పాలను అర్చకులు పలువురికి పంపిణీ చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు టీటీడీ అధికారులు, అర్చకులు తెలిపారు.

అలరించిన బకాసుర వధ నాటకం



బాలయ్యగారిపల్లెలో ఎడ్లబండిపై భీమ వేషధారి

కలకడ : మహాభారత యజ్ఞంలో భాగంగా సోమవారం నిర్వహించిన బకాసుర వధ నాటకం ప్రజలను ఆకట్టుకుంది. మండలంలోని స్థానిక శ్రీకామాక్షిసమేత సిద్దేశ్వరస్వామి ఆలయం సమీపంలో బాలయ్యగారిపల్లె మాజీ సర్పంచ్, ధర్మకర్త రామయ్య ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు భీముడు వేషధారణతో కళాకారులు వెళ్లి భక్తి శ్రద్ధలతో భక్తులు అందించిన పిండివంటలను సేకరించారు. సాయంత్రం భారతమిట్టమీద భీముడు–బకాసురుడు చేసిన యుద్ధ ఘట్టం ఆకట్టుకుంది. అనంతరం భీముడు పంచిపెట్టిన ప్రసాదం కోసం భక్తులు ఎగబడ్డారు.

ఘనంగా నీలకంట్రావుపేట దర్గా ఉరుసు



ఉరుసు వేడుకలకు తరలివచ్చిన భక్తులు

రామాపురం : నీలకంట్రావుపేట సమీపంలోని సద్గురు హజరత్ దర్బార్ అలీ షావలి రహంతుల్లా అల్లైబాబా, జలీల్ మస్తాన్‌వలి బాబాల ఉరుసు సోమవారం ప్రారంభమైంది. మొక్కుబడులు ఉన్న భక్తులు జెండాలు, పక్కీర్ల విన్యాసాల నడుమ జెండాను తీసుకొచ్చారు. జెండా మెరవణి అనంతరం రాత్రి ఖవ్వాలి పోటీలు జరిగాయి. మంగళవారం తహలీల్ మహా నైవేద్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉరుసు ఉత్సవాల్లో జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును ఎస్‌ఐ లక్ష్మీప్రసాద్ రెడ్డి తన సిబ్బందితో చేపట్టారు. వచ్చి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలను దర్గా స్వామిజీ కమిటీ సభ్యులు తీసుకున్నారు.

వైభవంగా ఓబులేసు కోన తిరునాల

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఆకేపాటి

ఒంటిమిట్ట : మండల పరిధిలోని తప్పెటవారిపల్లె, ఇబ్రహీంపేట గ్రామాల సమీపంలో ఉన్న ఓబులేసు కోనలో తిరునాల వైభవంగా జరుగుతోంది. సోమవారం తిరునాలలో వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల ఆలయ మర్యాదలతో ఆకేపాటికి స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించి, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అదే రోజు సాయంత్రం వేల ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

తిరునాల సందర్భంగా ఆ రోజు మధ్యాహ్నం బండలాగుడు పోటీలు రసవత్తరంగా నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి ఘనంగా ప్రారంభించారు. మొత్తం ఐదు ఎడ్ల కాడ్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలలో కడప జిల్లా, ప్రొద్దుటూరు టౌన్ కి చెందిన ద్వార్షల గురివిరెడ్డి కాడ్లు మొదటి స్థానం, అన్నమయ్య జిల్లా నందలూరుకు చెందిన షేక్ హబీబుల్లా కాడ్లు రెండో స్థానం, కడప జిల్లా నరసాపురానికి చెందిన కామని ప్రతాప్ రెడ్డి కాడ్లు మూడో స్థానంలో నిలిచాయి. విజేతలకు నగదు ప్రోత్సాహకాలను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కూండ్ల ఓబుల్‌రెడ్డి, నల్లగొండు సుబ్బారెడ్డి, నాగం మల్లేశ్వరరెడ్డి, తేలూరు వెంకట శేషారెడ్డి, ఇరగంరెడ్డి శ్రీకర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



ప్రచారంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఆకేపాటి, ఎంపీపీ

నందలూరు(రాజంపేట) : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి, రాజంపేట శాసనసభ అభ్యర్థి ఆకేపాటి అమరనాథ రెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఆకేపాటి భరత్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నల్ల తిమ్మయ్యగారిపల్లి, న్యూ తిమ్మరాజుపల్లి, నడిగడ్డ అగ్రహారం, ఎల్లమరాజుపల్లి, కొండాయపల్లి, హరిజనవాడ, మర్రిపల్లి, ఆడపూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా నల్లతిమ్మయ్యగారిపల్లిలోని పేట గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన గొప్ప వ్యక్తి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డిని, ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గడికోట ఉషారాణి, పార్టీ మండల అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, జేసీఎస్ కన్వీనర్ కలీం, గడికోట సుబ్బారెడ్డి, గీతాల నరసింహారెడ్డి, దాదిరెడ్డి నరసారెడ్డి, అరిగెల సౌమిత్రి, సిద్ధవరం గోపిరెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, ఇబ్బు, మాబాషా, ఓట్స్ శ్రీను, గుండు గోపాల్ రెడ్డి, మధురాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే బీసీలకు రాజ్యాధికారం



ప్రచారాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ ఓబయ్య

సిద్దవటం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే బీసీ వర్గాల వారికి రాజ్యాధికారం సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాధవరం–1,2,3 వార్డుల పంచాయతీ సర్పంచ్ చేపూరి ఓబయ్య తెలిపారు. సిద్దవటం మండలంలోని మాధవరం 1,2,3, వార్డుల గ్రామ పంచాయతీలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓబయ్య ప్రతి ఇల్లు తిరిగి కరపత్రాలను అందిస్తూ రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డికి, ఎం.పి. అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో అన్నీ వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగన్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఓటర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు పుత్తా శ్రీనివాసులు, సి.శ్రీరాములు, చేపూరి పురుషోత్తమరావు, లంక మల్లేశ్వరరావు, మాడా సుబ్బారావు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రంగుల పండుగ.. సంబరాల వేడుక



రాజంపేట టౌన్: నృత్యం చేస్తున్న ప్రజలు



ఓబులవారిపల్లెలో..



సంబేపల్లె మండల కేంద్రంలో..

- అంబరాన్నంటిన హోలీ ఆనందం
- రంగులు చల్లుకున్న యువత, పిల్లలు

రాజంపేట టౌన్ : పిల్లలు, పెద్దలు అన్న తేడా లేకుండా సోమవారం హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా యువత, రాజస్థాన్‌కు చెందిన వ్యాపారులు హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. రంగ్‌దే బసంతి అంటూ నృత్యాలు చేశారు. రాజస్థాన్‌కు చెందిన ప్రజల ఆనందానికి ఆకాశమే హద్దయింది. పట్టణంలోని అన్ని వీధుల్లో రాజస్థాన్‌కు చెందిన ప్రజల సందడి కనిపించింది. యువకులు బైక్‌లపై సందడి చేశారు. అనంతరం పెద్దఎత్తున ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానానికి చేరుకొని డ్రమ్స్ వాయిస్తూ దాండియా, హోలీ నృత్యాలు చేశారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని శ్రీ రిషీ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రత్యేకంగా హోలీ సంబరాలు నిర్వహించారు. కరస్పాండెంట్ యువరాజ హోలీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకరిపై మరొకరు వసంతులు చల్లుకొని హోలీ పండుగను నిర్వహించుకున్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండలంలోని పెద్దబిడికి, చిన్నబిడికి గ్రామాలలోని పలు ప్రాంతాలలో ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువత పెద్దఎత్తున రంగులు చల్లుకుంటూ సంబరాల్లో పాల్గొన్నారు. అలానే మండల పరిధిలోని పెద్దబిడికి, చిన్నబిడికిలలో హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. సాంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు, యువత రంగులు చల్లుకున్నారు. నృత్యాలు చేశారు.

గాలివీడులో..

గాలివీడు : మండల కేంద్రంలోని చైతన్య పాఠశాలలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగుల పండుగను కేరింతలు, ఆనందోత్సాహాల నడుమ సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు హోలీ పండుగను వేడుకగా నిర్వహించారు. చిన్నారులు, యువతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. ప్రతి వ్యక్తి జీవితం రంగులమయం కావాలని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నా, పెద్ద కలిసి ఆడిపాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో హోలీ సంబరాల్లో యువత పాల్గొంది.



గాలివీడు: హోలీ వేడుకల్లో చిన్నారులు



సంబేపల్లె మండలం పెద్దబిడికిలో సాంప్రదాయ దుస్తుల్లో హోలీ వేడుకల్లో యువత, మహిళలు